Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు :3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మంగళవారం జూన్21, 2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ఇంటిపై విరిగిపడిన కొండచరియలు- ఏడుగురు మృతి

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో :** జమ్ముకశ్మీర్ పూంఛ్ జిల్లాలో ఓ ఇంటిపై పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలతో సహా ఏడుగురు దుర్మరణం చెందారు. లోరాన్ గ్రామంలోని ఎత్తైన ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. కొండచరియలు పడిన ఇల్లు మట్టితో నిర్మించినదని అధికారులు చెప్పారు. అక్కడ ప్రస్తుతం సహాయక చర్యలు చేపట్టారు. ఆదివారం నుంచి పూంఛ్ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వర్షాల కారణంగా లోరాన్‌లో ఏడుగురు సహా మొత్తం 17 మంది మరణించగా, ఆరుగురు గల్లంతయ్యారు.

# ఆక్వా రంగాన్ని ఆదుకోండి



- **ముగ్గురు కేంద్రమంత్రులకు చంద్రబాబు లేఖలు**

**టి మీడియా , జూలై 20 , అమరావతి బ్యూరో :** ఏపీలో ఆక్వా, రైతు సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు ముగ్గురు కేంద్రమంత్రులకు ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు. జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్ దిగుమతికి రొయ్యల మేత తయారీదారులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్?కు చంద్రబాబు లేఖ రాశారు. ఆక్వా కల్చర్ రంగాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్?కు మరో లేఖ రాశారు. ఎఫ్?సీవీ పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు కల్పించాలని కోరారు. ఆక్వా కల్చర్ ఏరియేటర్లపై జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్?కు సీఎం విజ్ఞప్తి చేశారు.

జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు కార్యాలయం రాష్ట్ర రైతు సమస్యలపై సీఎం చంద్రబాబు ముగ్గురు కేంద్రమంత్రులకు లేఖలు రాశారు. రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకైన సోయాబీన్ మీల్ ధరలు పెరిగినందున మేత తయారీ ఖర్చులు ఎక్కువ అయ్యాయని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్?కు లేఖ ద్వారా వివరించారు. ధరల నియంత్రణకు సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇవ్వాలన్నారు. దీంతో నాణ్యమైన ముడిసరుకు అందుబాటులోకి వస్తుందన్నారు. లక్షల మంది రొయ్యల రైతులు, కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. విదేశీ మారకద్రవ్యం లభిస్తుందన్నారు. ఏపీలో ఆక్వారంగ పురోగతికి జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు కార్యాలయం అమరావతిలో ఏర్పాటు చేయాలని మరో లేఖలో సీఎం కోరారు. ఇప్పటికే నెక్కల్లులో భూమిని కేటాయించామన్నారు. 2028 నాటికి కార్యాలయాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

**5 శాతం ప్రోత్సాహకాలు**

ఈక్వెడార్ నుంచి అమెరికా, చైనా, యూరోప్ లాంటి దేశాలకు రొయ్యల ఎగుమతులు పెరగాయని, దీంతో ధరలు పడిపోయాయని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ ద్వారా సీఎం తెలిపారు. ఫిష్ మీల్ లభ్యతను క్రమబద్ధీకరించాలన్నారు. రొయ్యల ఫీడ్?లో ఉపయోగించే చేప పొడిని 5 శాతం ప్రోత్సాహకాలతో ఎగుమతికి అనుమతిస్తున్నారన్నారు. దీన్ని నియంత్రించాలని కోరారు. దేశీయ రొయ్యల ఫీడ్ తయారీదారుల అవసరాలు తీరాకే ఎగుమతులకు అనుమతించాలన్నారు. ఎఫ్?సీవీ పొగాకు 70 శాతం మేర ఎగుమతి అవుతోందన్న సీఎం జింబాబ్వే, టాంజానియా దేశాల్లో మాత్రం ఎగుమతిదారులకు రాయితీలు, సుంకాల మినహాయింపు ఇస్తున్నారన్నారు. అలాంటి మద్దతు లేక భారతీయ పొగాకు ఎగుమతిదారులు తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్నారని అన్నారు.

**5 లక్షల వరకూ వన్ టైమ్ టాప్ అప్**

భారత-అమెరికా వాణిజ్య ఒప్పందంతో ఆక్వా దిగుమతులపై సుంకం 10 శాతానికి తగ్గినప్పటికీ అనిశ్చితి కొనసాగుతోందన్న సీఎం జోక్యం చేసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?ను లేఖ ద్వారా కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుపై 5 లక్షల వరకూ వన్ టైమ్ టాప్ అప్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశీయ మార్కెటింగ్ కోసం 100 కోట్ల కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీని 40 నుంచి 28 శాతానికి తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలోని లక్షలాది మంది పొగాకు రైతులతో పాటు డీలర్లు, ఎక్స్ పోర్టర్లకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సీజేపీ ఆందోళనలో ఉద్రిక్తత



- **పోలీసులు అదుపులోకి అభిజీత్ దీప్కే**
- **కేంద్రంపై ప్రతిపక్షాలు ఫైర్**

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో :** పరీక్షల సంస్కరణలు, ప్రశ్నాపత్రాల లీకేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దిల్లీలో నిర్వహించిన 'సంసద్ చలో' ర్యాలీ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పార్లమెంటు స్ట్రీట్‌లోకి పెద్ద ఎత్తున సీజేపీ కార్యకర్తలు వచ్చి వర్షంలోనూ వారి ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. పోలీసులపైకి ఆందోళనకారులు వాటర్ బాటిళ్లు, చెప్పులు విసిరారు. తోపులాటలో పోలీసులు, ఆందోళనకారులకు గాయాలయ్యాయి. దీనిపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి.



నిరాహార దీక్షను విరమించిన కొద్ది సేపటికే అభిజీత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సీజేపీ తెలిపింది. అయితే పోలీసులు మాత్రం అభిజీత్ దీప్కేను అదుపులోకి తీసుకున్నారని వార్తలను దిల్లీ పోలీసులు ఖండించారు. ఆ వార్తలు పూర్తిగా అవాస్తమని తెలిపారు.

మరోవైపు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దారుణంగా దాడి చేస్తున్నారని, విద్యార్థులకు ఎంపీలు మద్దతు ఇవ్వాలని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ కోరారు. కేంద్రం తమను చర్చలకు ఆహ్వానించిందన్న సౌరవ్ దాస్ కేంద్రమంత్రి నడ్డాతో చర్చల్లో అశుతోష్?తో కలిసి పాల్గొంటానని తెలిపారు. అయితే చర్చలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

ఇదిలా ఉండగా దిల్లీలో ఆందోళనల మధ్యే సీజేపీ ప్రతినిధులు కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిశారు. జేపీ నడ్డా ఆహ్వానం మేరకే ఆయన్ను కలిశామన్న (సీజేపీ) ప్రతిని సౌరవ్ దాస్ తమ డిమాండ్లకు సంబంధించి వినతిపత్రం అందించామని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను తక్షణమే నిర్బంధం నుంచి విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశామన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, ఆత్మహత్యలు చేసుకున్న నీట్ అభ్యర్థులకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరినట్లు (సీజేపీ) ప్రతినిధులు తెలిపారు. ఈ డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించేందుకు కొంత సమయం ఇవ్వాలని నడ్డా విజ్ఞప్తి చేశారని వివరించారు. మరోవైపు ఆందోళనలు విరమించి దిల్లీలో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు సహకరించాలని ప్రతినిధులను నడ్డా కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో నడ్డా పేర్కొన్నారు.

**మోదీ సర్కార్‌పై ఖర్గే విమర్శలు**

విద్యార్థులపై లాఠీఛార్జ్‌ను ప్రజాస్వామ్యంపై దాడిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభివర్ణించారు. సమస్యనలను చెప్పుకోవడానికి వచ్చిన వారిపై దాడి చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదని అన్నారు. పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ఆయన, నీట్ ప్రశ్న పత్రంతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యాయని తెలిపారు. అయోధ్యలో విరాళాల చోరీపై ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యత వహించాలని డిమాండ్ ఖర్గే డిమాండ్ చేశారు. విద్యా విధానంలో అనేక సమస్యలు ఉన్నాయని ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. వాటిపై చర్చ జరపకుండా విద్యార్థులపై ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కూడా స్పందిస్తూ సీజేపీ నిరసనలపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతపై లాఠీఛార్జ్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. చర్చలకు ప్రభుత్వం నిరాకరించడం వల్లే ఈ ఆందోళనలు, అవాంతరాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో యువత తమ అసంతృప్తిని, కోపాన్ని వ్యక్తం చేయడానికి ఒక వేదిక ఉండాలని, ఆందోళనలను బలప్రయోగంతో అణచివేయడం సరికాదని ఆయన హితవు పలికారు. యువతలో పేరుకుపోయిన నైరాశ్యానికి ఈ ఆందోళనలు అద్దం పడుతున్నాయని చెప్పారు.

**యువత డిమాండ్లు వినాలి**

ఈ ఘటనపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. లక్షలాది మంది యువత న్యాయం కోసం వీధుల్లోకి వస్తే వారి మాట వినాల్సిందిపోయి లాఠీఛార్జ్‌కు ఆదేశించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం అహంకారాన్ని విడిచిపెట్టి యువత డిమాండ్లను వినాలని, ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడం, పార్లమెంట్ వైపు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా నిరసనకారుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. యువత లేవనెత్తుతున్న అంశాలపై చర్చించి పరిష్కారం చూపాలని సూచించారు.

# త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్

- **అనుమానాస్పద మృతి**

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో :** త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ అనుమానాస్పద స్థితిలో సోమవారం మృతి చెందారు. అగర్తలాలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సోమవారం ఆయన తన సర్వీస్ పిస్టల్?తో కాల్చుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం. ఆయనను గమనించిన సిబ్బంది వెంటనే అగర్తలాలోని గోవింద్ బల్లభ్ పంత్ ఆసుపత్రికి తరలించారు. "డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్‌ను మధ్యాహ్నం 12 గంటలకు ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆయన నాడి కొట్టుకోవడం ఆగిపోయింది, రక్తపోటు లేదు. మేము 40 నిమిషాలకు పైగా సీపీఆర్ ఇచ్చి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు 12.48 గంటలకు ఆయన మరణించినట్లు ధ్రువీకరించాం. పోస్టుమార్టం తర్వాతే మరణానికి గల కచ్చితమైన కారణం తెలుస్తుంది" అని గోవింద్ వల్లభ్ పంత్ హాస్పిటల్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ ప్రదీప్ భౌమిక్ తెలిపారు.






# విలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం





- **కొణిజర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**టి మీడియా, జులై 20, కొణిజర్ల:** వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు. దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ. 1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. 1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ. 23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగాఅభినందించారు.

# మండల అధ్యక్షుని ఆద్వర్యం లో చెక్కుల పంపిణీ

**టీ మీడియా ,జులై 20, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 18 మందికి దాదాపుగా ఆరు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఏం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎన్ నాగేశ్వర్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది . ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి తులసి రాజు ,కౌన్సిలర్లు దండు శీను సద్దల వెంకటరాములు కో ఆప్షన్ సభ్యులు గంగాధర్ బంగారు భాస్కర్, రామ లక్ష్మారెడ్డి మన్వర్ధన్ రెడ్డి గోపాల్ యాదవ్, మల్లేష్, సర్పంచులు సత్యన్న,దశరథ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**టీ మీడియా, జులై 20,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోనిమహిళా పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ సబ్జెక్టులు బోధించడానికి అతిథి అధ్యాపక పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పెబ్బేర్ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు ఖాళీలు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ 02 ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 04 ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ 03 ఇంగ్లీష్ 01మాథ్స్01 ఫిజిక్స్01 కెమిస్ట్రీ 01 చొప్పున మొత్తం13 ఖాళీలు కలవు అభ్యర్థులు ఎం ఏ ఎమ్మెస్సీ ఎంటెక్ బీటెక్ లేదా పీహెచ్డీ ఉత్తీర్ణులై ఉండాలి ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల దరఖాస్తు లు అందజేయాలన్నారు24వ తారీకు శుక్రవారం అభ్యర్థులు మౌఖిక పరీక్షకు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఒక సెట్ జిరాక్స్ రెండు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తీసుకు రాగలరు అన్నారు వివరాలకు ఈ 8096907523 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో




### ●ప్రేమ్ నందన్‌కు కాంస్య పతకం

**టి మీడియా , జూలై 20 , హైదరాబాద్ బ్యూరో :**
టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన బొమ్మ రంజిత్ కుమారుడు ప్రేమ్ నందన్ గౌడ్ రాష్ట్ర స్థాయి అండర్-15 జూనియర్ బాలుర బ్యాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు.ఈ నెల 16 నుంచి 19 వరకు హైదరాబాద్‌లోని మణికొండలో నిర్వహించిన యోనెక్స్ సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-15 జూనియర్ బాలుర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్లో ప్రేమ్ నందన్ ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని దక్కించుకుని కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఐఏఎస్ అధికారి చాహత్ బజ్‌పాయ్, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రేమ్ నందన్ పతకం, ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు. ప్రేమ్ నందన్ విజయంపై అతని తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దేశంలోనే తొలి డెంగ్యూ వ్యాక్సిన్‌కు కేంద్రం ఆమోదం



### ●ఎవరు అర్హులు? ఎన్నిసార్లు తీసుకోవచ్చు?

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో :**
భారత్‌లో డెంగ్యూ వైరస్‌కు వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చింది. దేశంలో తొలి డెంగ్యూ నివారణ వ్యాక్సిన్ ‘క్యూడెంగా’ విడుదలకు కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి ఇచ్చింది. ప్రముఖ జపానీస్ ఔషధ తయారీ సంస్థ ‘తకేడా’ ఈ టీకాను అభివృద్ధి చేసింది. 4 నుంచి 60 ఏళ్ల వయసు గల వారు ఈ వ్యాక్సిన్ తీసుకునేందుకు అర్హులని కంపెనీ తెలిపింది. గతంలో డెంగ్యూ సోకిందా లేదా అనే విషయంతో సంబంధం లేకుండా, ఏ ముందస్తు రక్తపరీక్షలు లేకుండా దీనిని వేయించుకోవచ్చు. 3 నెలల వ్యవధిలో 2 డోసులుగా ఈ వ్యాక్సిన్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. 2022లో లాంచ్ అయిన ఈ వ్యాక్సిన్, 43 దేశాల్లో ఆమోదం పొందింది. ఆస్పత్రి పాలయ్యే ప్రమాదాన్ని ఈ టీకా రికార్డు స్థాయిలో తగ్గిస్తోందని 7 సంవత్సరాల క్లినికల్ డేటా స్పష్టం చేస్తోంది.

**ఒక డోసులో 0.5 ఎంఎల్**
డెంగీకి కారణమయ్యే 4 రకాల వైరస్? సీరోటైప్?ల నుంచి రక్షణ కల్పిస్తుంది. మూడు నెలల వ్యవధిలో రెండు సార్లు వేసుకునే ఈ వ్యాక్సిన్?ను 0.5 ఎంఎల్ చొప్పున తీసుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యాక్యిన్‌ను డబ్ల్యూహెచ్‌వో సిఫార్సు చేసింది. దీనిని ఇప్పటికే ఆసియాలోని 43 దేశాల్లో ఆమోదించారు. దోమల వల్ల ఇప్పటికే భారత్?లో వేలాది మంది డెంగీ బారిన పడుతున్నారు.

**ధర ఎంతంటే**
కాగా, ఈ వ్యాక్సిన్ ధరను భారత్‌లో అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. ఈ ధరను అనేక అంశాలు ప్రభావితం చేయవచ్చని విశ్లేషకులు అంటున్నారు. అటు భారత్?లో ఏటా 50 మిలియన్ల డోసుల వరకు ఉత్పత్తి చేయడానికి తకేడా, హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ ఇతో తయారీ భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇది కాలక్రమేణా ఖర్చులను తగ్గించడంలో సహాయపడుతుంది. స్థానిక తయారీ సరఫరాను మెరుగుపరచి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు. అయితే, ఈ టీకాను మొదట ప్రైవేట్ మార్కెట్‌లో మాత్రమే ప్రవేశపెడతారా లేదా ప్రభుత్వ రోగనిరోధక కార్యక్రమాల్లో చేర్చుతారా అనే దానిపై కూడా ధర ఆధారపడి ఉంటుంది.

**84.1 శాతం వరకు నిరోధన**
2025లో సుమారు లక్షలకు పైగా డెంగీ కేసులు నమోదయ్యాయి. ఇంకా అధికారుల దృష్టికి రానివి చాలానే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే డెంగీ కేసుల్లో మూడోవంతు భారత్?లోనే నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యాక్సిన్?కు డ్రగ్? కంట్రోలర్? జనరల్? ఆమోదం తెలపింది. రెండు డోసులు పూర్తయిన తర్వాత డెంగీ వల్ల ఆసుపత్రిలో చేరాల్సిన అవసరాన్ని ఈ వ్యాక్సిన్ 84.1 శాతం వరకు నిరోధించినట్లు క్లినికల్ ట్రయల్స్‌లో తేలింది.

**డెంగీ ఎలా వస్తుంది?**
ఉదయం వేళలో కుట్టే టైగర్? దోమల కారణంగానే మాత్రమే డెంగీ జ్వరం వస్తుందని డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ దోమ కుడితే ఒక వారానికే 104 డిగ్రీల జ్వరం వస్తుందని పేర్కొన్నారు. దాంతో పాటు చలి, ఒళ్లునొప్పులు, కంటి వెనక భాగంలో నొప్పి, నీరసం అధికంగా ఉంటుందని చెప్పారు. చర్మంపై దురద, రెండో దశలో జ్వరం తగ్గిన తర్వాత రెండు రోజులకు తెల్లకణాలు, ప్లేట్‌లెట్లు తగ్గిపోతాయని తెలిపారు. అయితే ఈ జ్వరం వల్ల వంద మందిలో ఐదారుగురికి మాత్రమే సీరియస్‌గా మారుతుందని అన్నారు. కానీ ఒక సారి డెంగీ వచ్చిన వ్యక్తి మళ్లీ వస్తే దాన్ని తీవ్రత అధికంగా ఉంటుందని స్పష్టం చేశారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**
డెంగ్యూ నుంచి కోలుకున్న తర్వాత, ఒక వ్యక్తి చాలా వారాలపాటు అలసట, బలహీనతగా అనిపిస్తుంది. పూర్తిస్థాయిలో కొలుకునే వరకూ విశ్రాంతి తీసుకోవడం మంచిది. హైడ్రేటెడ్‌గా ఉండడం చాలా ముఖ్యం. పూర్తిస్థాయిలో తగ్గినట్లుగా అనిపిస్తే మరోసారి వైద్యుడిని సంప్రదించాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే అది ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# టీటీడీకి రూ.కోటి విరాళం..



**టి మీడియా , జూలై 20 , తిరుమల :**
తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు మరో భారీ విరాళం అందింది. విజయవాడకు చెందిన అన్ బ్లిక్స్ క్లౌడ్ డేటా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో తిరుమల కుమార్ కనకమేడల సోమవారం రూ.కోటి విరాళాన్ని అందజేశారు.శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు దాత తిరుమల కుమార్ కనకమేడల రూ.కోటి విలువైన డిమాండ్ డ్రాఫ్ట్‌ను అందించారు. శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టు ద్వారా పేద, అర్హులైన విద్యార్థులకు విద్యా సహాయం అందించేందుకు ఈ విరాళం ఉపయోగపడనుంది. దాత ఔదార్యాన్ని టీటీడీ అధికారులు అభినందించారు.

# నేనేం తప్పు చేయలేదు.. వాట్సాప్ స్టేటస్ పెట్టి

### ●ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం

**టి మీడియా , జూలై 20 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కేసులో ఊహించని పరిణామం ఎదురైంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించి అతన్ని ఎర్రగడ్డలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. కాగా, ఆత్మహత్యకు ముందు తన తప్పేమీ లేదని ఉదయ్ కృష్ణారెడ్డి వాట్సాప్ స్టేటస్ పెట్టడం గమనార్హం .
తనతోపాటు శిక్షణ పొందుతున్న తోటి ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఈ ఏడాది జూన్ 23 నుంచి తనను లైంగికంగా వేధిస్తున్నాడని, వాట్సాప్ ద్వారా అసభ్యకర మెసేజ్‌లు పంపి బూతులు తిడుతున్నాడని ఓ ట్రైనీ ఐపీఎస్ అధికారిణి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి రహస్యంగా తన వ్యక్తిగత ప్రైవేట్ వీడియోలను చిత్రీకరించి తీవ్రంగా బెదిరిస్తున్నాడని, ఆ వీడియోలను తన భర్తకు పంపి మానసికంగా వేధించడంతోపాటు వాటిని సోషల్ మీడియాలో పెడతానంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇటీవల తనను బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి ప్రైవేట్ భాగాలను తాకుతూ లైంగిక వేధింపులకు పాల్పడటంతోపాటు చంపేందుకు ప్రయత్నించాడని, మెడపై కత్తి పెట్టి ఆ గది నుంచి బయటకు వెళ్లకుండా నిర్బంధించాడని ఆ అధికారిణి ఆరోపించారు. దీంతో ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 74, 75, 77, 78, 79, 127(2), 115(2), 351(2) సెక్షన్లతోపాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని 66ఈ, 67ఏ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.
ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు.. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహిళా ఐపీఎస్ ట్రైనీ చేసిన ఆరోపణలు నిజమని ప్రివిలేజ్ కమిటీ నిర్ధారించింది. ఈ కమిటీ నిర్ణయంతో జాతీయ పోలీస్ అకాడమీ నుంచి ఉదయ్ కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. దీంతో మనస్తాపానికి గురైన ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించాడు. దీనికి ముందు తన తప్పేమీ లేదంటూ వాట్సాప్‌లో స్టేటస్ పెట్టాడు. ఇప్పుడు ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.



# బ్రిటన్ కు కొత్త ప్రధాని..

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో :**బ్రిటన్ కొత్త ప్రధానిగా లేబర్ పార్టీ నాయకుడు ఆండీ బర్నమ్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల లేబర్ పార్టీ నాయకుడిగా ఎన్నికైన ఆయన, బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో కింగ్ చార్ల్స్-3ను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానం అందుకున్నారు. అనంతరం కీర్ స్టార్మర్ స్థానంలో బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

**స్థిరత్వమే లక్ష్యం**
ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం 10 డౌనింగ్ స్ట్రీట్ ఎదుట తొలి ప్రసంగం చేసిన బర్నమ్.. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించడమే తన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. జీవన వ్యయ భారం తగ్గించడం, నిరాశ్రయ సమస్య నిర్మూలన, ఆర్థిక సంస్కరణలు, అధికార వికేంద్రీకరణ, ప్రజా సేవల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు. అలాగే దేశంలో మెరుగైన రాజకీయ సంస్కృతిని తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**స్టార్మర్ రాజీనామా**
పదవి నుంచి వైదొలగే ముందు డౌనింగ్ స్ట్రీట్‌లో చివరిసారిగా మాట్లాడిన కీర్ స్టార్మర్.. బ్రిటన్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన వారసుడిగా బాధ్యతలు చేపడుతున్న ఆండీ బర్నమ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు వెళ్లి కింగ్ చార్ల్స్-3కు అధికారికంగా రాజీనామా సమర్పించారు.
2024 సాధారణ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించినప్పటికీ, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో, పార్టీ అంతర్గతంగా అసంతృప్తి పెరిగింది. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీ భారీగా స్థానాలు కోల్పోయింది. దీంతో స్టార్మర్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో ఆయన పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయగా, ఆండీ బర్నమ్ ఏకగ్రీవంగా లేబర్ పార్టీ నాయకుడిగా ఎన్నికయ్యారు.

**పదేళ్లలో ఏడో ప్రధాని**
56 ఏళ్ల ఆండీ బర్నమ్ గతంలో జర్నలిస్టుగా తన వృత్తిని ప్రారంభించి, అనంతరం లేబర్ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగారు. 2001లో తొలిసారి బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికై టోనీ బ్లెయిర్, గార్డన్ బ్రౌన్ ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. 2017 నుంచి గ్రేటర్ మాంచెస్టర్ మేయర్‌గా సేవలందించిన ఆయన అధికార వికేంద్రీకరణకు బలమైన మద్దతుదారుగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో ఆయనను “కింగ్ ఆఫ్ ది నార్త్” అని కూడా పిలుస్తారు. బర్నమ్ బాధ్యతలు చేపట్టడంతో గత పదేళ్లలో బ్రిటన్‌కు ఏడో ప్రధానమంత్రి లభించినట్లైంది.



# పెరూలో వరుసగా రెండు భూకంపాలు

### ● ఆరుగురు మృతి

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో :**
పెరూ రాజధాని లీమాకు తూర్పున ఉన్న జునిన్ ప్రాంతంలోని చుపాకా ప్రావిన్స్‌లో శనివారం రాత్రి వరుసగా రెండు భూకంపాలు సంభవించాయి. ఈ ఘటనలో కనీసం ఆరుగురు మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చనే అనుమానంతో సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**రెండుసార్లు కంపించిన భూమి**
పెరూ జాతీయ భూకంప కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం, మొదటి భూకంపం రిక్టర్ స్కేలుపై 5.1 తీవ్రతతో, రెండో భూకంపం 3.7 తీవ్రతతో నమోదైంది. మొదటి భూకంపం 24 కిలోమీటర్ల లోతులో, రెండోది 18 కిలోమీటర్ల లోతులో సంభవించింది. అయితే, యూరోపియన్-మెడిటరేనియన్ సీస్మాలజికల్ సెంటర్ (జుమీజ) మొదటి భూకంప తీవ్రతను 5.6గా అంచనా వేసింది.

**48 ఇళ్లు ధ్వంసం.**
పెరూ జాతీయ పౌర రక్షణ సంస్థ అధిపతి లూయిస్ వాస్క్వెజ్ తెలిపిన వివరాల ప్రకారం, భూకంపాల ప్రభావంతో 48 ఇళ్లు పూర్తిగా ధ్వంసమవ్వగా, 18 ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనతో సుమారు 400 మంది నిరాశ్రయులయ్యారు. బాధితులకు తాత్కాలికంగా టెంట్లు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పిస్తున్నారు.
చుపాకా ప్రాంతంలోని చాలా ఇళ్లు మట్టి ఇటుకలతో (అడోబ్) నిర్మించబడిన సాధారణ గృహాలు కావడంతో



భూకంప ధాటికి సులభంగా కూలిపోయాయి. శిథిలాలను తొలగిస్తూ సహాయక సిబ్బంది, అగ్నిమాపక దళాలు సహాయక చర్యలను ముమ్మరం చేశాయి.
పెరూ అధ్యక్షురాలిగా ఎన్నికైన కీకో ఫుజిమోరి ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
కాగా, పెరూ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో ఉండటంతో అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ప్రపంచంలోని మొత్తం భూకంప కార్యకలాపాల్లో సుమారు 85 శాతం ఈ ప్రాంతంలోనే నమోదవుతాయని భూకంప నిపుణులు పేర్కొంటున్నారు.

# చేపల చెరువు వద్దని తిరుగుబాటు




**టీ మీడియా, జులై 20, నర్వ :**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో పెద్ద చెరువుకు ముప్పు కలిగించే చేపల చెరువు నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని 300 మంది రైతులతో నారాయణపేటలో భారీ నిరసన చేసిన రైతులు గ్రామస్తులు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు రైతుల మహా ర్యాలీ చేశారు . నినాదాలతో మార్మోగిన నారాయణపేట జిల్లా కేంద్రం. నర్వ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 107, 108లో నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ చాపల చెరువు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తూ నర్వ గ్రామ రైతులు, ప్రజలు భారీ ఆందోళన చేపట్టారు. సుమారు 300 మంది రైతులు, గ్రామస్థులు నారాయణపేట జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఆకుపచ్చ కండువాలు ధరించిన రైతులు, చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని చేసిన నినాదాలతో జిల్లా కేంద్రం మార్మోగింది.చాపల చెరువు వద్దు.. నర్వ పెద్ద చెరువు ముద్దని అక్రమ చాపల చెరువు నిర్మాణం ఆపాలి నర్వ పెద్ద చెరువును కాపాడాలి. రైతుల భవిష్యత్తును రక్షించాలి. అంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

రైతులు మాట్లాడుతూ నర్వ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 107, 108లో ఎలాంటి అనుమతులు లేకుండా చాపల చెరువు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. ఈ నిర్మాణం పూర్తయితే సహజ నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి, వర్షపు నీరు నర్వ పెద్ద చెరువుకు చేరే మార్గాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నర్వ పెద్ద చెరువు కేవలం ఒక నీటి వనరు మాత్రమే కాదని.. అది గ్రామ రైతుల జీవనాధారమని వారు పేర్కొన్నారు. ఒక వ్యక్తి ప్రయోజనం కోసం గ్రామ ప్రజల భవిష్యత్తును, రైతుల సాగునీటి అవసరాలను, నర్వ పెద్ద చెరువు మనుగడను ప్రమాదంలోకి నెట్టడం సరికాదని స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేపడతారు అని అధికారులను నిలదీశారు.

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చాపల చెరువు నిర్మాణం చేపడుతున్న వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, అధికారిక పత్రాలు, సంబంధిత శాఖల క్లియరెన్స్‌లపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు తేలితే వెంటనే పనులను నిలిపివేసి, ఇప్పటికే చేపట్టిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం 300 మంది రైతులు, గ్రామస్థులు భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి తమ సమస్యను వివరించారు.సర్వే నంబర్లు 107, 108లో చేపడుతున్న చాపల చెరువు నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. అలాగే నర్వ పెద్ద చెరువుకు వచ్చే సహజ నీటి ప్రవాహాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైతుల స్పష్టమైన డిమాండ్ చేశారు.చెరువులు కాపాడాలి.. రైతులను కాపాడాలి. సహజ నీటి ప్రవాహాన్ని రక్షించాలి. నర్వ పెద్ద చెరువు మనుగడను కాపాడాలి. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాపట్ల యువ వైద్యుడు దుర్మరణం

**టి మీడియా , జూలై 20 , బాపట్ల :**
బాపట్ల పట్టణంలోని భీమవారిపాలెంకు చెందిన ప్రముఖ న్యాయవాది లేళ్ల శ్రీనివాసరావు పెద్ద కుమారుడు, హైదరాబాద్‌లోని నిమ్స్ వైద్యశాలలో వైద్యుడిగా పనిచేస్తున్న డాక్టర్ లేళ్ల అనిరుద్ (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన కుటుంబ సభ్యులతో పాటు స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

స్నేహితుడు హర్షతో కలిసి రామాపురం బీచ్‌కు వెళ్లిన అనిరుద్, రాత్రి సమయంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై బాపట్లకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. వాడరేవు––రామాపురం రోడ్డులోని ఓ కల్వర్టు సమీపానికి చేరుకోగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనిరుద్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అతడిని చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువ వైద్యుడు అనిరుద్ అకాల



మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# యాదగిరిగుట్టలో నేటి నుంచి నాలుగు రోజులపాటు వరుణ యాగం



**టి మీడియా , జూలై 20 , యాదాద్రి భువనగిరి :**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో సోమవారం నుండి నాలుగురోజుల పాటు వర్ష పాశుపత వరుణ యాగాన్ని నిర్వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను అధిగమించి, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ యాగాన్ని తలపెట్టారు. ఈ యాగంలో పాల్గొనే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఫలితాల్లో ఓఎంఆర్ షీట్ల గోల్‌మాల్..

## ⏭ 707 మార్కులొస్తే రిజల్ట్స్‌లో మాత్రం 217 స్కోర్..!

**టి మీడియా , జూలై 20 , అమరావతి బ్యూరో :**
నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు జరిగాయని పలువురు విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం నిర్వహించిన విచారణలో పలు ఓఎంఆర్ షీట్లలో మార్పులు జరిగినట్లు తేల్చింది. ఒక కేసులో ఓఎంఆర్ షీట్ పూర్తిగా కృత్రిమ మేధస్సు సాయంతో రూపొందించబడిందని, మరో కేసులో షీట్‌ను తారుమారు అయినట్లు ఎన్టీఏ అధికారులు కూడా అంగీకరించారు. విచారణ అనంతరం తప్పుడు ఆరోపణలు చేస్తూ, పరీక్షా వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి మార్పులు చేసిన పత్రాలను ఉపయోగిస్తున్న అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్టీఏ హెచ్చరించింది.



అసలు ఈ వివాదం పుణేకు చెందిన ఓ విద్యార్థి ఫిర్యాదుతో ప్రారంభమైంది. జూలై 13 రాత్రి ఎన్టీఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న ఓఎంఆర్ షీట్ ఒకటి, జూలై 15న ఈమెయిల్ ద్వారా అందిన మరో ఓఎంఆర్ షీట్ ఒకటి తనకు అందాయని అతను పేర్కొన్నాడు. రెండింటిపైనా తన పేరు ఉన్నప్పటికీ, సమాధానాలు భిన్నంగా ఉన్నాయని తెలిపాడు. జూలై 13న తన కుమారుడు డౌన్‌లోడ్ చేసిన ఓఎంఆర్ షీట్‌ను అధికారిక ఆన్సర్ కీతో సరిపోల్చి చూసినప్పుడు అతనికి 720 మార్కులకు గాను 707 మార్కులు రావాల్సి ఉందని లెక్కించాం. కానీ ఫలితాలు ప్రకటించినప్పుడు రెండో ఓఎంఆర్ షీట్ ఆధారంగా కేవలం 217 మార్కులే వచ్చినట్లు చూపించారని విద్యార్థి తండ్రి తెలిపారు.

మరోవైపు బీడ్‌కు చెందిన ఓ విద్యార్థి కూడా తన ఓఎంఆర్ షీట్ ఎన్టీఏ అప్‌లోడ్ చేసిన దానితో సరిపోలుతున్నప్పటికీ తనకు కేవలం 95 మార్కులు మాత్రమే ఇచ్చారని ఆరోపించాడు. తుది ఆన్సర్ కీ ప్రకారం తనకు 522 మార్కులు రావాల్సి ఉందని అతను పేర్కొన్నాడు. పుణే విద్యార్థి సమర్పించిన పత్రాలను పరిశీలించిన అనంతరం ఆ ఓఎంఆర్ షీట్ పూర్తిగా ఏఐ ద్వారా సృష్టించబడినదని ఎన్టీఏ తేల్చింది. బీడ్ విద్యార్థి కేసులో మాత్రం ఓఎంఆర్ షీట్‌ను తారుమారు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై ఎన్టీఏ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో స్పందిస్తూ.. 'అన్ని ఫిర్యాదులను నిశితంగా పరిశీలిస్తున్నాం. పరిశీలన కోసం సమర్పించిన ఓఎంఆర్ షీట్లలలో అనేకం నకిలీవి. వీటిని ఏఐతో రూపొందించినవిగా గుర్తించాం. విద్యార్థులు, తల్లిదండ్రులు అసలైన ఓఎంఆర్ షీట్లను మాత్రమే సమర్పించాలి. నకిలీ, ఏఐతో రూపొందించిన ఓఎంఆర్ షీట్లు సమర్పిస్తే ఫిర్యాదుదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని' పేర్కొంది.

# ఎల్పీజీ స్థానంలో వంటగ్యాస్‌గా ఇథనాల్..



## ⏭ కొత్త పాలసీ తీసుకురానున్న కేంద్రం

**టి మీడియా , జూలై 20 , ఢిల్లీ బ్యూరో:**
ఎల్పీజీ సిలిండర్లు లేని భారతీయ ఇండ్లు చాలా అరుదు. ప్రతి ఇంట్లో వంట కోసం ఎల్పీజీ వినియోగిస్తున్న రోజులివి. అయితే, త్వరలో ఎల్పీజీని ఇథనాల్ రీప్లేస్ చేయబోతుంది. ఇప్పటికే వాహనాల్లో ఇథనాల్ కలిసిన పెట్రోల్ అందుబాటులోకిరాగా.. త్వరలో డీజిల్ కూడా వినియోగంలోకి రానుంది. ఇది పూర్తయ్యేలోపు ఎల్పీజీ స్థానంలో ఇథనాల్‌ను వంటగ్యాస్‌గా ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అవుతోంది. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)కి ప్రత్యామ్నాయంగా ఇథనాల్ ఆధారిత వంటగ్యాస్‌ను కేంద్రం తీసుకురానున్నట్లు సమాచారం.దీనిపై ఇప్పటికే కేంద్ర పెట్రోలియం, చమురు మంత్రిత్వశాఖ కసరత్తులు ప్రారంభించింది. ఇథనాల్ ఉత్పత్తి, ఇథనాల్‌పై సబ్సిడీ, సరఫరా వంటి అంశాలపై కేంద్రం అధ్యయనం చేస్తోంది. దేశంలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న చమురు స్థానంలో ఇథనాల్‌ను ప్రవేశపెట్టబోతుంది. ఈ అంశంలో చమురు ఉత్పత్తి, సరఫరా సంస్తలతో కూడా కేంద్రం సంప్రదింపులు జరుపుతోంది. ఇక, ఎల్పీజీ స్థానంలో ఇథనాల్‌పై సెప్టెంబర్‌లోపు ఒక పాలసీని కేంద్రం రూపొందించనుంది. ఇది అమలులోకి వస్తే ఎల్పీజీ బదులు ఇథనాల్‌తోనే వంట చేసుకోవచ్చు. ఎల్పీజీ నుంచి వినియోగదారులు ఇథనాల్‌వైపు మారితే వారికి సబ్సిడీ కూడా ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది.భారీ సరఫరా, పంపిణీ వ్యవస్థను కూడా అందుబాటులోకి తేవాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. దేశంలో ఇప్పటికి ఇథనాల్ ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం లేదు. మన అవసరాలకంటే ఎక్కువే ఇథనాల్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం మన సంస్థలకు ఉంది. ఇప్పటికే దేశంలో ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 20 బిలియన్ లీటర్లకంటే ఎక్కువే ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే మరో 4 బిలియన్ లీటర్ల ఉత్పత్తి సామర్థ్యం పెరగనుంది. ఈ మొత్తంలో ప్రభుత్వం లక్ష్యమైన ఈ20 పెట్రోల్ కోసం 11 బిలియన్ లీటర్ల ఇథనాల్ వినియోగం అవుతోంది. మిగిలిన దాంట్లో 3-3.5 బిలియన్ లీటర్ల వరకు ఇథనాల్‌ను ఫార్మా సంస్థలు, లిక్కర్ సంస్తలు, కెమికల్ సంస్థలు వాడుతున్నాయి.ఇంకా ఏడు బిలియన్ లీటర్ల వరకు ఇథనాల్ మిగిలిపోతోంది. దీంతో ఈ ఇథనాల్‌ను వంట గ్యాస్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో చమురు సంస్థలు ఇప్పటికే పరీక్షలు జరుగుతున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో సఫలమైతే ఇథనాల్ కుకింగ్ గ్యాస్ అందుబాటులోకి వస్తుంది.

# విజయ్‌పై పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు





## ⏭ డీఎంకే ఎమ్మెల్యే అరెస్ట్

**టి మీడియా , జూలై 20 ,చెన్నై:**
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌పై అభ్యంతరకరమైన, బెదిరింపు వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎమ్మెల్యే జీఆర్ మార్కండేయన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన అరెస్ట్‌కు నిరసనగా డీఎంకే కార్యకర్తలు, నేతలు ఆందోళన చేపట్టారు. జూలై 18న జరిగిన బహిరంగ సభలో డీఎంకే ఎమ్మెల్యే మార్కండేయన్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కొలత్తూర్ నియోజకవర్గంలో ఓడిన డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్‌ను సీఎం విజయ్ పరోక్షంగా విమర్శించడంపై ఆయన స్పందించారు. 'ముఖ్యమంత్రి తన తండ్రి కోసం వెతుకుతున్నానని అసెంబ్లీలో అంటున్నారు. సిగ్గులేని ముఖ్యమంత్రి. అసెంబ్లీలో మిమ్మల్ని మేం చూసుకుంటాం. అసెంబ్లీ తలుపులు మూసివేస్తానని ఆయన అంటున్నారు. ఒకవేళ ఆయన వాటిని మూసివేస్తే, ఆయన ఎముకలు విరిగిపోతాయి. అసెంబ్లీని మూసి చూడమనండి' అని అన్నారు.కాగా, సీఎం విజయ్‌కు పరువునష్టం కలిగించేలా, ఆయనను బెదిరించేలా డీఎంకే ఎమ్మెల్యే మార్కండేయన్ చేసిన ఈ వ్యాఖ్యలపై టీవీకే ప్రతినిధి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. టుటికోరిన్ ఎస్పీ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. డీఎంకే ఎమ్మెల్యే మార్కండేయన్ అరెస్ట్‌కు నిరసనగా డీఎంకే నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పోలీస్ చర్యను ఖండిస్తూ నినాదాలు చేశారు.మరోవైపు ఈ నెల ప్రారంభంలో ముఖ్యమంత్రి విజయ్‌పై వ్యాఖ్యలు చేసిన తిరుచెందూర్ డీఎంకే ఎమ్మెల్యే అనిత రాధాకృష్ణన్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. అయితే అదే రోజు బెయిల్‌పై విడుదలయ్యారు

# దేశంలో 152 పేపర్ లీకులు : రాహుల్ గాంధీ

**టీమీడియా, న్యూఢిల్లీ :**
నీట్ లీకేజీలకు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ చరిత్రలో యువతకు అత్యంత వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ అని ఆయన ఆరోపించారు. సోమవారం పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన సీజేపీ కార్యకర్తలు, విద్యార్థులను పోలీసులు అడ్డుకుని లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించిన ఘటన నేపథ్యంలో రాహుల్ ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. '152 పేపర్ లీకులు- 7.5 కోట్ల విద్యార్థులు బాధితులు' దేశంలో 152 పేపర్ లీకుల ఘటనలు జరిగాయని, సుమారు 7.5 కోట్ల మంది విద్యార్థులు వాటి ప్రభావానికి గురయ్యారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయినప్పటికీ ఒక్క నిందితుడికీ శిక్ష పడలేదని విమర్శించారు. కానీ యువతకు మాత్రం శిక్ష పడింది అని అన్నారు. విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా తప్పించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. విద్యార్థులు న్యాయమైన ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పాల్సింది పోయి లాఠీలు, నిర్బంధాలతో స్పందిస్తోందని అన్నారు. ప్రశ్నాపత్రాలు లీక్? చేసినవారు స్వేచ్ఛగా తిరుగుతుంటే, న్యాయం కోరుతున్న విద్యార్థులను ఈడ్చుకెళ్లి



కొడుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. యువతను ఈ ప్రభుత్వం విఫలం చేయడమే కాకుండా వారిపైనే దాడి చేస్తోందని విమర్శించారు.

**'విద్యార్థులు నేరస్థులు కాదు'**
దిల్లీ వీధుల్లో ఆందోళన చేస్తున్న యువత నేరస్థులు కాదని, తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులని రాహుల్ గాంధీ చెప్పారు. వారి డిమాండ్లు సమంజసమైనవేనని, వాటిని కేంద్ర ప్రభుత్వం అంగీకరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలోని విద్యా వ్యవస్థ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ చాలా కాలంగా ఇదే విషయాన్ని చెబుతూ వస్తోందని, ఇది తాత్కాలిక సమస్య కాదని పేర్కొన్నారు. అలాగే, దేశ విద్యా సంస్థలపై ఒకే సంస్థ ఆధిపత్యం పెరుగుతోందని ఆరోపించారు. యువత ఆందోళనలు సహజ ప్రతిస్పందన అని, వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రధాని మోదీ దేశ యువతను గౌరవించడం లేదని ఆరోపించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా బలప్రయోగానికి దిగడం సరైన విధానం కాదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

**వాంగ్‌చుక్ దీక్ష కొనసాగింపు**
ఇదిలా ఉండగా, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్?చుక్ తన ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. సీజేపీ తలపెట్టిన చలో సన్సద్ మార్చ్‌లో విద్యార్థులపై పోలీసుల ఉక్కుపాదాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పార్లమెంటు సభ్యులను కలిసేందుకు విద్యార్థులను అనుమతించే వరకూ దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు సీరియస్

**టీమీడియా, హైదరాబాద్ :**
హైడ్రా తీరుపై హైకోర్టు మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలున్నప్పటికీ ఓ ప్రైవేట్ భూమిలోకి ప్రవేశించి నిర్మాణాలు కూల్చివేసి, ఫెన్సింగ్ వేయడమేంటని హైడ్రా కమిషనర్ రంగనాథ్?పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయాలి కానీ ధిక్కరించకూడదని హైకోర్టు పేర్కొంది. లోతుకుంట పరిధిలో ఉన్న తమ భూమికి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారని, కోర్టు ఆదేశాలున్నా లెకచేయకుండా నిర్మాణాలను కూల్చివేశారని శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్ కంపెనీ ఎండీ నర్సయ్య కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ పిటిషన్?పై విచారణ చేపట్టిన హైకోర్టు సాయంత్రం 6.30గంటలకు రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు సీరియస్ : హైకోర్టు ఆదేశాల మేరకు రంగనాథ్ న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు. పిటిషనర్?కు చెందిన భూమిలో జోక్యం చేసుకోవద్దంటూ ఆదేశాలున్నప్పటికీ ఎలా ఫెన్సింగ్ వేశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఒకే భూమిపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు




దాఖలయ్యాయంటే న్యాయస్థానాల పట్ల మీకున్న గౌరవం ఏపాటిదో అర్థమవుతోందని హైకోర్టు పేర్కొంది. చెరువులు, నాలాల ఆక్రమణలను తొలగించడం మంచి పరిణామమే అయినప్పటికీ ప్రైవేట్ భూముల్లో కోర్టు ఉత్తర్వులున్నప్పటికీ కలుగజేసుకోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం హైడ్రాకు వ్యసనంలా మారిందని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్?ను అదుపు చేయాలని ఏజీని ఆదేశించింది. పిటిషనర్? భూమిలో జోక్యం చేసుకోవద్దంటూ హైడ్రాను హైకోర్టు ఆదేశించింది. అతడిపైకేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ కూడా ఇవ్వడం లేదంటూ పిటిషనర్? తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.